నవశకానికి.. శ్రీకారం

- వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోపై ప్రజల హర్షం
- సీఎం జనరంజక పాలనకు అది తార్కాణమని వెల్లడి
- బడుగు, బలహీనవర్గాలకు అనుగుణంగా ఉందని కితాబు

అల్లిపురం/జగదాంబ/కంచరపాలెం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శనివారం ఎలక్షన్ మేనిఫెస్టో విడుదల చేశారు. గత మేనిఫెస్టోను మించి ఉన్న ఇప్పటి మేనిఫెస్టో పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మేనిఫెస్టోను పవిత్రంగా భావించే జగనన్న చెప్పాడంటే.. చేస్తాడంతే అని సర్వత్రా నమ్మకంగా చెబుతున్నారు. గతంలో ఇచ్చిన వాటి కంటే మెరుగైన సంక్షేమం అమలు చేయనున్నారని ప్రస్తుత మేనిఫెస్టో చూస్తేనే అర్థమవుతుందని చెబుతున్నారు.



అమ్మఒడి మరింత మెరుగయింది



ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అమ్మ ఒడి మా కుటుంబానికి ఎంతో మేలు చేసింది. ఇప్పటికే మూడేళ్లుగా ఆ పథకం వల్ల మాకు లబ్ధి జరుగుతోంది. పిల్లల చదువులకు ఆ నగదు ఎంతో సాయంగా ఉంటుంది. అమ్మ ఒడిని మరింత మెరుగు పరిచి అమలు చేయడం సంతోషకరం. పేదల పట్ల ఆయనకున్న శ్రద్ధ కొత్త మేనిఫెస్టో వల్ల స్పష్టంగా తెలుస్తోంది.

– ఎ.రూపమ్మ, కుమ్మరవీధి

వికలాంగులకు సీఎం మేలు చేశారు..



సీఎం జగన్ మాలాంటి వికలాంగులకు ఎంతో మేలు చేశారు. వలంటీర్ల ద్వారా ఇంటికి తీసుకొచ్చి మరీ పింఛన్ అందించారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఎండైనా, వానైనా ఇబ్బంది పడి లైన్‌లో ఉండి పింఛన్లు తీసుకోవాల్సి వచ్చేది. జగనన్న మా పింఛన్లు పెంచినా, పెంచకపోయినా మేము ఆయన్నే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటాం.

– మద్ది శంకరరెడ్డి, అమ్మవారివీధి

జగనన్న మాటిస్తే అమలు చేస్తారు



జగనన్న మాటిస్తే మాట తప్పరు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా అదనంగా ఎన్నో హామీలు అమలు చేసి చూపించారు. వాటితో ఎందరో పేదలు లబ్ధి పొందారు. ఈ సారి కూడా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి మాట నిలబెట్టుకుంటారు. పేదల సంక్షేమం కోసం మళ్లీ జగనన్ననే గెలిపించుకోవాలి.

– కొటియాడ గంగాధర్, కల్లుపాకలు, 35వ వార్డు

అన్నదమ్ముడిలా ఆదుకుంటున్నారు..



సీఎం జగన్ అక్కచెల్లెమ్మలను అన్నదమ్ముడిలా ఆదుకుంటున్నారు. రూ. 2 వేలున్న పింఛన్‌ను రూ.3 వేలు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టుకున్నారు. రానున్న ఎన్నికల్లో దానిని రూ.3,500 చేస్తామని హామీ ఇచ్చారు. ఆయన చెబితే చేస్తారంతే. ఈ విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు. చంద్రబాబులా ప్రజలను మాయ చేసే నైజం సీఎం జగనన్నది కాదు.

– ఒమ్మి శివకుమారి, కృష్ణాగార్డెన్స్

పేదల అజెండా.. జగనన్న మేనిఫెస్టో..



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో పేదలకు అండగా నిలిచేలా ఉంది. గత ఎన్నికల్లో మేనిఫెస్టోని భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించిన ఆయన మరోసారి జనరంజకమైన మేనిఫెస్టో విడుదల చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం, రక్తం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిది.

– పాకా సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి

అమ్మ ఒడి సాయం పెంచటం సంతోషకరం..



సీఎం జగన్ మేనిఫెస్టోలో అమ్మ ఒడి సాయం పెంచడం ఎంతో సంతోషం కలిగించింది. మా పిల్లల విద్యావసరాలకు మాత్రమే ఆ నగదును ఖర్చు చేసేవాళ్లం. పెరిగిన సొమ్ము వల్ల పిల్లల చదువుల అవసరాలు మరింతగా తీరుతాయి. మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకుంటే పేదల జీవితాలు బాగుపడతాయి.

– పాత్రపల్లి శ్యామల, జ్ఞానాపురం

చేసిన అభివృద్ధే గెలిపిస్తుంది

- 27వ వార్డులో ఉత్సాహంగా వాసుపల్లి ప్రచారం
- హారతులు పట్టి స్వాగతం పలికిన మహిళలు



దొండపర్తి ప్రచారంలో వాసుపల్లికి హారతులిస్తున్న మహిళలు



కుళాయి నీళ్లు పడుతున్న మహిళకు సాయం చేస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

సీతమ్మధార : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమమే తమను గెలిపిస్తుందని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం జీవీఎంసీ 27వ వార్డు దొండపర్తిలో రెండవ రోజు ప్రచారం జోరుగా సాగించారు. పార్టీ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూబజార్, అమర్‌నగర్, కళా ఆస్పత్రి, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. స్థానికులు హారతులు పట్టి వాసుపల్లికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాసుపల్లి రజకుల సమస్యలు తెలుసుకున్నారు. దోబీఘాట్‌లో బట్టలుతికి ఆకట్టుకున్నారు. మహిళలతో పాటు కుళాయి నీళ్లు పట్టి వారితో ముచ్చటించారు. అశోక్‌నగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మాజీ కార్పొరేటర్ జి.వి.రవిరాజ్, పద్మనాభం అమ్మాజీ, చిట్టిబోయిన శివ, అజయ్, మద్ది శివారెడ్డి, అశోక్, గురుమూర్తి, జి.అప్పలరెడ్డి, కనకమహాలక్ష్మి, సింహాద్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాసుపల్లిని కలసిన జగనన్న అభిమాని



గొర్లె సన్యాసిరావును అభినందిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

అల్లిపురం : రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో బైక్ యాత్ర చేస్తున్న గొర్లె సన్యాసిరావు శనివారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ను అతని కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సన్యాసిరావుని వాసుపల్లి అభినందించారు. 175 నియోజకవర్గాల్లో బైక్ యాత్ర చేయడం ఆనందదాయకమన్నారు. అనంతరం సన్యాసిరావు మాట్లాడుతూ ప్రస్తుతం 151వ నియోజకవర్గానికి చేరుకున్నానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి నియోజకవర్గంలో వివరాలు సేకరిస్తున్నానని తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్‌కుమార్‌కు చాలా క్రేజ్ ఉందన్నారు.

క్లుప్తంగా

కనకమహాలక్ష్మికి సహస్ర తులసీదళార్చన



తులసీదళార్చనలో సిరులతల్లి

డాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో, అమ్మవారి త్రికాల పంచామృతాభిషేక సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. సహస్ర తులసీదళార్చనలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,500, త్రికాల పంచామృతాభిషేక సేవలో పాల్గొనాలనుకునే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చని ఆలయ ఈవో పి. శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సనాతన ధర్మంతోనే వెలుగు వైపు పయనం

డాబాగార్డెన్స్ : సనాతన ధర్మాన్ని ఆచరించాలని స్వామి సాయి దత్త లోకేశ్వరానంద పిలుపునిచ్చారు. పాతనగరంలో గల గీతా భవనంలో శ్రీకాళహస్తి ఏర్పేడు సుఖబ్రహ్మ ఆశ్రమ వ్యవస్థాపకుడు విద్యాప్రకాశానందగిరి స్వామి 110వ జయంతి నిర్వహించారు. గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి ఆశీస్సులతో ఈ కార్యక్రమం జరిగింది. పెందుర్తి ఆశ్రమం పీఠాధిపతి స్వామి శ్రీసాయి దత్త లోకేశ్వరానంద విద్యాప్రకాశానందగిరి స్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ పుణ్యభూమిపై నివసిస్తున్న ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని, హిందూ ధర్మాన్ని ఆచరించాలన్నారు. గీతా ప్రచార సమితి గౌరవ అధ్యక్షుడు వై. కృష్ణమూర్తి, అధ్యక్షుడు చావలి విశ్వేశ్వరరావు, కార్యదర్శి ఎం. వనజాదేవి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, కోశాధికారి జీవీఆర్ ప్రసాద్, జి. లక్ష్మీ నరసింహ, డి. కనకవల్లి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన వైద్య విద్యార్థులు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు

మహారాణిపేట : ఆంధ్రా మెడికల్ కాలేజీ బ్లడ్ బ్యాంక్, ఎన్ఎస్ఎస్ యూనిట్, ఏఎంసీ బ్లడ్ డొనేషన్ స్టూడెంట్స్ అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో శనివారం కేజీహెచ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఆరు వైద్య విద్యార్థుల బృందాలు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రక్తదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎస్పీఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.మనోజ్ అరవింద్, అనాటమీ అసిస్టెంటు ప్రొఫెసర్ డాక్టర్ హేమరాధిక, ఎస్పీఎం, మెడిసిన్, ఓటీజీ, పోస్టు గ్రాడ్యుయేట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా వజ్జిపర్తి



పార్టీ నాయకులతో వజ్జిపర్తి శ్రీనివాసరావు

డాబాగార్డెన్స్ : కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగా ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది వజ్జిపర్తి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షురాలు షర్మిల ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వజ్జిపర్తి శ్రీనివాసరావు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి గంగాధర్, పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి, చినబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వెల్లువలా వచ్చి.. మద్దతుగా నిలిచి..

- వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న చేరికలు



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న బెంగాలీ స్వర్ణకారుల సంఘం ప్రతినిధులు



35వ వార్డు పండా వీధికి చెందిన సామాజిక సేవకులతో వాసుపల్లి



వాసుపల్లి సమక్షంలో పార్టీలో చేరిన ఫర్మాన్ మసీద్ ముస్లింలు



పార్టీలో చేరిన పవర్ స్టార్ ఫ్యాన్స్‌తో వాసుపల్లి



వీటీ కృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన 33వ వార్డు చినిపిల్లివీధికి చెందిన స్థానికులతో వాసుపల్లి



కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారితో వాసుపల్లి

డాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీ దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కి బెంగాలీ స్వర్ణకారుల సంఘం మద్దతు తెలిపింది. వాసుపల్లి కార్యాలయంలో శనివారం వీరంతా 38వ వార్డు నాయకుడు గురజాపు రవి నేతృత్వంలో పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు. స్వర్ణకారుల ఓట్లు వార్డు పరిధిలో సుమారు 1500 వరకు ఉన్నాయని తామంతా వైఎస్సార్‌సీపీకే మద్దతుగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఇస్మాయిల్, ఆలీభాయ్, రిజ్వల్, బెంగాలీ సాయిరాం తదితరులు ఉన్నారు.

28వ వార్డు నుంచి..

జీవీఎంసీ 28వ వార్డు నుంచి సుమారు 50 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వార్డు నాయకుడు రాపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో నమ్మి రామకృష్ణ, కోరాడ వాసు, చిన్న, పల్లా కృష్ణ, పిన్నింటి రాంబాబు, జి. లక్ష్మి, వరలక్ష్మి, బొట్టా దేవి తదితరులు ఉన్నారు.

35వ వార్డు నుంచి..

35వ వార్డు పండా వీధికి చెందిన సామాజిక సేవకులు, లక్ష్మణ్‌యూత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు లక్ష్మణ్, మరో 200 మంది యువకులు పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ నేతృత్వంలో పార్టీలో చేరారు. జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి కోన శంకర్, వార్డు నాయకులు, కార్యకర్తలు, లక్ష్మణ్ యూత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వాసుపల్లికి మద్దతుగా ఫర్మాన్ మసీద్ ముస్లింలు

వాసుపల్లి గణేష్‌కుమార్ గెలుపే లక్ష్యంగా తామంతా వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటామని రామకృష్ణా జంక్షన్ ఫర్మాన్ మసీదు ముస్లింలు ముక్తకంఠంతో తెలిపారు. రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజావల్లీ ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎండీ షఫీ, జహంగీర్, రెహ్మాన్, బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి పవర్ స్టార్ ఫ్యాన్స్..

జీవీఎంసీ 32వ వార్డుకి చెందిన పవర్‌స్టార్ ఫ్యాన్స్ జిమ్ బాయ్స్ వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వి సతీష్‌కుమార్, టి వినోద్‌కుమార్, రాజు, ప్రసాద, లక్ష్మణకుమార్, శ్రీనివాస్, దిలీప్, శివ, మణికంఠ, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

33వ వార్డు నుంచి..

అల్లిపురం : వార్డు నాయకులు, జేసీజే ఇన్‌చార్జి కర్రి నీలకంఠం, బొడ్డేటి ప్రసాద్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరమెట్ట, నారాయణవీధి ప్రాంతాల నుంచి సుమారు వంద మంది వాసుపల్లి సమక్షంలో పార్టీలో చేరారు. అలాగే చినిపిల్లి వారి వీధికి చెందిన 30 మంది వీటీ కృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. 37వ వార్డు నుంచి వార్డు నాయకురాలు టెంకు దుర్గా ఆధ్వర్యంలో జాలారిపేటకు చెందిన మర్చంట్ నేవీ సెకండ్ ఆఫీసర్ వాసుపల్లి సతీష్‌తో పాటు 70 మంది పార్టీలో చేరారు. 30 వార్డు నుంచి వార్డు కార్పొరేటర్ కోడూరి అప్పలరత్నం ఆధ్వర్యంలో వంద మంది మహిళలు, యువకులు పార్టీలో చేరారు. 39వ వార్డు నుంచి మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో వార్డులో శ్రీ లక్ష్మీ గణపతి శివపార్వతి సాయినాథ దత్తాత్రేయ ఆలయ సంఘం పెద్దలు పార్టీలో చేరారు. 32వ వార్డు నుంచి వార్డు నాయకుడు మూలే రామిరెడ్డి ఆధ్వర్యంలో వార్డుకి చెందిన 50 మంది పార్టీలో చేరారు.

వైఎస్సార్‌సీపీతోనే సంపూర్ణ న్యాయం



పూర్ణామార్కెట్‌లో కలాసీలకు కరపత్రాలు పంచుతున్న అలపన కనకరెడ్డి



34వ వార్డులో ప్రచారం చేస్తున్న లింగం శ్రీనివాసరావు తదితరులు



30వ వార్డులో ప్రచారం చేస్తున్న వాసుపల్లి కోడలు రాశి, కోడూరు అప్పల రత్నం



39వ వార్డులో ప్రచారం చేస్తున్న కొల్లి సింహాచలం

డాబాగార్డెన్స్ : వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని పలువురు పార్టీ నాయకులు తెలిపారు. దక్షిణలోని పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు.

36వ వార్డులో..

జీవీఎంసీ 36వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ శనివారం వార్డు పరిధి సున్నపువీధి, గన్నేరు వీధి తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. వార్డు నాయకుడు మాసిపోగు రాజు, స్థానికులు పాల్గొన్నారు.

37వ వార్డులో..

37వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ నేతృత్వంలో వార్డు పరిధి పలు ప్రాంతాల్లో ముమ్మర ప్రచారం చేశారు. దక్షిణ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ తనయుడు వాసుపల్లి సూర్య ప్రచారంలో పాల్గొని తన తండ్రి గణేష్‌కుమార్ చేసిన సేవా కార్యక్రమాలు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

30వార్డులో..

మహారాణిపేట : జీవీఎంసీ 30వ వార్డు పరిధి తాడివీధి, కుమ్మరివీధి, జెండా చెట్టు, రజక వీధి తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ అప్పలరత్నంతో కలిసి వాసుపల్లి కోడలు రాశి ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పెంటపల్లి సత్యనారాయణం దశమంతుల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

41వ వార్డులో..

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ నేతృత్వంలో శనివారం ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ సీనియర్ నాయకుడు, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ సుబ్బలక్ష్మినగర్, రావులపల్లి, బాబుకాలనీ, సెబాస్టియన్ కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. వేళంగిణిరావు, కుమార్, మధు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, అన్నపూర్ణ, దేవి, జ్యోతి, కుమార్, శ్రావణి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ..

డాబాగార్డెన్స్ : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికలకు సంబంధించి విడుదల చేసిన మేనిఫెస్టోను విశాఖ సౌత్ క్లస్టర్‌-4 మండల అధ్యక్షుడు పీతల వాసు శనివారం వార్డు నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. కనకల ఈశ్వర్, నీలాపు లక్ష్మి, కోరాడ సురేష్, బెవర మహేష్, బుల్లెట్ రవి, అడపా శివ తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డులో..

జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డులో వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి కార్యకర్తలతో కలిసి పూర్ణామార్కెట్, స్ప్రింగ్‌రోడ్డు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

39వ వార్డులో..

జగదాంబ : జీవీఎంసీ 39వ వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం శనివారం నల్లవారివీధి, రుద్రవారివీధి, కుర్పా మార్కెట్, ఉడ్‌యార్డు స్ట్రీట్, గానుగలవీధి ప్రాంతాల్లో ప్రచారం చేశారు. వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


లింగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో..

అల్లిపురం : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, 34వ వార్డు నాయకుడు లింగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పచ్చిరిపల్లి రామారావు ఆధ్వర్యంలో..

పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రామారావు, ఎం.రమేష్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర మెట్ట, పాలసంఘం, నారాయణవీధి, సాయిబాబా వీధి తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు, బూత్ ప్రెసిడెంట్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సరైన ప్రణాళికతో అందరికీ సంక్షేమం



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సాయిశంకర లండా

అల్లిపురం : ప్రణాళికాబద్ధమైన ఆలోచనల ద్వారా విద్య, వైద్యం, అభివృద్ధిని ప్రజలకు అందించేందుకు అవకాశం కలుగుతుందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిజిస్ట్రార్ కంపెనీస్, డిప్యూటీ రిజిస్ట్రార్ సాయిశంకర్ లండా అన్నారు. రోటరీ ఇంటర్నేషనల్ విశాఖపట్నం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సామాజికం పేరిట నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ద్వారా నిజంగా అవసరమైన వారికి వాటిని నేరుగా అందించే అవకాశం ఉంటుందన్నారు. గవర్నర్ ఆర్.మోషినల్లీ, శ్యామ్ మొవ్వ, సంజాయ్, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ సుబ్బారావు రావూరి, రోటరీ కార్యదర్శి పీవీ రఘుపతి, వైస్ ప్రెసిడెంట్ వినయ్‌గాంధీ, డాక్టర్ త్రినాథ్ నిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి గొంప రాజీనామా

డాబాగార్డెన్స్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి గొంప గోవిందరాజు రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ఎల్లమ్మతోటలో గల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ పూర్వ వైభవానికి కృషి చేశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారిని కాక, కనీసం జెండా పట్టుకోలేని వారు, పార్టీ కార్యాలయం ఎక్కడ ఉందో తెలియని వారికి టికెట్లు కేటాయించడంలో ఆంతర్యమేంటో పార్టీ అధ్యక్షురాలు షర్మిల తెలపాలన్నారు.

ఎంపీ అభ్యర్థి ఝాన్సీకి క్రైస్తవుల సంఘీభావం



బొత్స ఝాన్సీకి సంఘీభావం తెలుపుతున్న క్రైస్తవ సంఘాల ప్రతినిధులు

డాబాగార్డెన్స్ : విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీకి క్రైస్తవ సంఘ ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. క్రైస్తవ సంఘాల తరఫున చోడవరపు కరుణా సాగర్ నేతృత్వంలో ఇతర జిల్లాల పాస్టర్లు, ఫెలోషిప్ సభ్యులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ప్రభుదాస్, డానియల్, పాల్‌రాజ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేతలకు వాసుపల్లి అభినందన



సత్యనారాయణ, చిన్నిలను అభినందిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్

మహారాణిపేట : వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటపల్లి సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశమంతుల వేణుగోపాల్ (చిన్ని)లను ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ శనివారం అభినందించి సత్కరించారు. తమ సేవలను గుర్తించి పదవులు కల్పించినందుకు సత్యనారాయణ, వేణుగోపాల్ (చిన్ని) నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు

కొమ్మాది: టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారంలో అనేక చోట్ల ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆర్వో భాస్కర్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అడ్వకేట్స్ ఎస్.సంతోష్‌కుమార్, ఇ.గిల్‌బర్ట్ శనివారం ఫిర్యాదు చేశారు. జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడలో శుక్రవారం టీడీపీ నాయకుల ఎన్నికల ప్రచారం అనంతరం డబ్బు పంపిణీ, శనివారం 6వ వార్డు కొమ్మాది త్రిశక్తి ఆలయంలో టీడీపీ కండువా వేసుకుని గంటా రవితేజ కోలాటం చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని భాస్కర్‌రెడ్డిని వీరు కోరారు.

పేద విద్యార్థిని చదువుకు సాయం



బషీరాకు ల్యాప్‌టాప్ అందిస్తున్న కేఎస్ఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ మురళీకృష్ణారెడ్డి

సీతమ్మధార: ఓ పేద విద్యార్థినికి కేఎస్ఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సాయమందించింది. నక్కవానిపాలేనికి చెందిన పేద విద్యార్థిని మహమ్మద్ బషీరా నగరంలోని జీవీపీ ఇంజినీరింగ్ మహిళా కళాశాలలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతోంది. విద్యార్థిని తండ్రి టైలర్ వృత్తి చేస్తూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన కుమార్తె చదువు నిమిత్తం సాయం కోసం కేఎస్ఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఆయన సంప్రదించారు. ట్రస్ట్ చైర్మన్ కర్రి మురళీకృష్ణారెడ్డి వెంటనే స్పందించి శనివారం రేసపువానిపాలెంలోని కార్యాలయంలో విద్యార్థిని బషీరాకు ల్యాప్‌టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే చాలా మంది పేదలకు తమ ట్రస్ట్ ద్వారా సేవలందించామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ట్రస్ట్ అధినేతకు బషీరా కృతజ్ఞతలు తెలిపింది.